
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
శుక్రవారం 16 ఆగస్టు 2024





స్వాతంత్ర్య పోరాట యోధులను సన్మానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి





జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (ఇన్‌సెట్)లో మాట్లాడుతున్న మంత్రి





ప్రజా పాలనకే.. ప్రాధాన్యం

- జిల్లా సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..
- వ్యవసాయ రంగానికి రూ.72వేల కోట్లు
- ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు
- రీ డిజైన్ల పేరుతో గత పాలకుల ఆర్థిక దోపిడీ
- యువత కోసం జాబ్ క్యాలెండర్
- రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఖుష్‌మహాల్ మైదానంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి

వరంగల్ సిటీ, ఆగస్టు 15: ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం, ప్రజాపాలనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నగరంలోని ఖిలా వరంగల్‌కోటలో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నాలుగుకోట్ల ప్రజల ఆకాంక్ష, యువత బలిదానాలు, విద్యార్థుల అలుపెరుగని పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణాలో ఎనిమిది మాసాల క్రితం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడి ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికే ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందన్నారు. దాదాపు ఏడు లక్షల 19 వేల కోట్ల అప్పులను గత ప్రభుత్వం తమకు అప్పగించిందని, ఆర్థిక క్రమశిక్షణతో పాలనను గాడిన పెడుతున్నామని తెలిపారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

చారిత్రాత్మక వరంగల్ నగర అబివృద్ధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కాకతీయులు పాలించిన గొప్ప చరిత్ర ఉన్న ఈ నగరాన్ని తెలంగాణకు రెండో రాజధానికగా అబివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ నగరాన్ని అబివృద్ధి చేస్తామని చెప్పారు. 2050 వరకు జనాభా పెరుగులకు అనుగుణంగా నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో ఫార్మాసిటీ, ఐటీ సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఏకో టూరిజం, ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్స్, స్టేడియం, ఏయిర్‌పోర్టు, లాజిస్టిక్ పార్క్, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నామని స్పష్టం చేశారు. వరంగల్ నగరం ఇన్నర్‌రింగ్‌రోడ్డు , ఔటర్ రింగ్‌రోడ్డు పనులు యుద్ధద ప్రాతిపాదికన చేపడుతామని చెప్పారు. వరంగల్ ఏయిర్‌పోర్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతం చేశామన్నారు. వరంగల్ నగరం వరదముప్పుకు గురి కాకుండా, వరదనీరు సాఫీగా వెళేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. వరంగల్ బస్‌స్టేషన్ స్థానంలో అత్యంత అధునాతన సౌకర్యాలతో కొత్త బస్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. సుమారు రూ.80 కోట్లతో వరంగల్‌లో నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (కలెక్టరేట్) పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో ప్రతీష్టాత్మకమైన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అన్ని హంగులతో త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గత కొన్ని రోజులుగా తమ ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఇప్పటికే కొన్ని కంపెనీలు వచ్చాయని, ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో కూడా కొన్ని కంపెనీలు ఇక్కడికి రావడానికి అంగీకరించాని తెలిపారు.

వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 72 వేల కోట్లు

తమప్రభుత్వ ఎజెండాలో వ్యవసాయ రంగం అత్యంత ప్రాధాన్యత అంశంగా ఉందని తెలిపారు. అందుకే ఈ వార్షిక బడ్జెట్‌లో రూ.72 వేల కోట్లను కేటాయించామని చెప్పారు. ఎన్నికలముందు ప్రకటించినట్లుగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రైతులకు పంట బీమా పథకం వర్తింపచేయడానికి ఈ సంవత్సరం నుంచి ప్రధానమంత్రి పసల్ బీమా యోజ పథకంలో చేరేందుకు నిర్ణయించామని తెలిపారు. ఈ పథకం కింద రైతుల తరపున బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రాష్ట్రంలో సన్నరకాల వరి ధాన్యాల సాగును ప్రొత్సహించేందుకు క్వింటాల్‌కు రైతులకు రూ.500ల బోనస్ చెల్లించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు.

నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు

ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఉండగా తెలంగాణలో 18.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించారని, ఇప్పటికి తెలంగాణాలో ఏ ఊరు వెళ్లినా ఇందిరమ్మ ఇళ్లే దర్శనమిస్తాయని గుర్తు చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం లక్షా ముప్పై వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లను మాత్రమే నిర్మించారని ఎద్దేవా చేశారు. ఈ ఇందిరమ్మ రాజ్యం లో ఇల్లులేని అర్హులైన ప్రతీ ఒక్కరికి రూ.5 లక్షల తో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మొదటి విడుతలో భాగంగా 2024-2025 లో రూ.22 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించామన్నారు. ప్రతీ నియోజకవర్గానికి 3500ల ఇందిరమ్మ ఇళ్ల

మిగతా 8వ పేజీలో..





వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు



భారతీయ సంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థినులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వరంగల్ కలెక్టరేట్/ఖిలావరంగల్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఖిలావరంగల్‌లోని ఖుష్‌మహాల్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్యశారదతో కలిసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరీమాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మామునూరులోని నవోదయ విద్యాలయం, టీజీఎంఎస్ నెక్కొండ పాఠశాల విద్యార్థులు దేశభక్తి ఉట్టిపేడలా నిర్వహి ంచిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతోగానో అలరించాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో విధి నిర్వహణలో సమర్థవంతమైన సేవలు అందించిన అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ సత్యశారద చేతుల మీదుగా శాఖల వారిగా ప్రశంసాపత్రాలను అందజేశారు.



విద్యార్థినుల నృత్య ప్రదర్శన



విజిలెన్సులు.. విచారణలు..

కేయూలో అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి

- మాజీ వీసీలపై విజిలెన్స్ విచారణకు ఆదేశం
- ఉద్యోగుల రెగ్యులరైజ్‌పై మాజీ వీసీ వెంకటరత్నంకు నోటీసులు
- ఇప్పటికే మాజీ వీసీ రమేష్‌పై వెల్లువెత్తిన ఆరోపణలు
- తాజాగా రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపైనా విచారణ
- వరుస సంఘటనలతో మసకబారుతున్న వర్సిటీ ప్రతిష్ఠ

7లో..

కేయూలో విచారణల కలకలం రేగుతోంది. అవినీతి, అక్రమాల పేరుతో ప్రొఫెసర్లపై ఎంక్వైరీల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే గత వీసీ రమేశ్‌పై ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించగా, తాజాగా పదేళ్ల కిందట వీసీగా పనిచేసిన బి.వెంకటరత్నంపై కూడా విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌లో ప్రభుత్వ నిబంధనలు పాటించలేదని ఆయనకు అధికారులు ఈనెల 12న నోటీసులు జారీ చేశారు. అన్ని వివరాలతో 16వ తేదీన హాజరుకావాలని కోరారు. అలాగే రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపై కొందరు రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేయాలని ఇన్‌చార్జి వీసీ కరుణను ప్రభుత్వం ఆదేశించింది.

ఇలా.. వరుస సంఘటనలతో వర్సిటీలో ఎప్పుడు, ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

ఏర్పాట్లలో విఫలమైన యంత్రాంగం

వరంగల్ కలెక్టరేట్, ఆగస్టు 15: అట్టహాసంగా నిర్వహించాల్సిన స్వాతంత్ర్య వేడుకలను జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేసింది. ఖిలావరంగల్‌లోని ఖుష్‌మహల్ మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో జిల్లా అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైనట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రౌండ్ చదును, మట్టిపోయడం లాంటి పనుల దగ్గర నుంచి అతిథులకు ఏర్పాటు చేసిన సీటింగ్ విషయంలోనూ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. స్వాతంత్ర్య సమరయోధులకు, మీడియా ప్రతినిధులకు కేటాయించిన సీట్ల విషయంలో స్పష్టత లేకపోవడం, బోర్డు ఒకే దగ్గర ఏర్పాట్లు చేయడంతో సమరయోధులు, మీడియా ప్రతినిధులు అసహనానికి గురై అసంతృప్తికి లోనయ్యారు. కార్యక్రమాన్ని సమన్వయ పరచాల్సిన డీపీఆర్వో ఆలస్యంగా వచ్చారు. ఇక మీడియా ప్రతినిధు లకు ఇవ్వాల్సిన ముఖ్య అతిథుల ప్రసంగాల బుక్‌లెట్‌ను ఆలస్యంగా ఇచ్చారు. ఉత్తమ ఉద్యోగుల జాబితా ప్రింట్‌ను అందించాల్సి ఉన్నప్పటికీ అందించలేదు. ఉత్తమ ఉద్యోగుల జాబితాలో పేరు లేని వారికి సైతం ఉత్తమ ఉద్యోగుల అవార్డులను ప్రదానం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో డీపీఆర్వో వ్యవహారశైలిని పలువురు విమర్శిస్తున్నారు. వరంగల్ కలెక్టర్ కార్యాలయానికి, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్యాలయానికి ఒక్కడే డీపీఆర్వో ఉండట ంతోనే ఆయన పలు సందర్భాల్లో అసహనానికి గురవుతు న్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కలెక్టరేట్‌లో జాతీయజెండాను ఎగురవేసి వందనం చేస్తున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయజెండాను జిల్లా కలెక్టర్ సత్యశారద ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, అబిద్ అలీ, పర్యవేక్షకులు రమేశ్, చంద్రశేఖర్, మంజుల, పవన్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండియన్ పోలీసు మెడల్స్‌కు ఎంపిక

శంభునిపేట, ఆగస్టు 15 : మామునూరు ఫోర్త్ బెటాలియన్‌లో ఆర్ఐగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన కోరుకొండ దయాశీల, ఏఆర్ఎస్ ఐగా పనిచేస్తున్న సలేంద్ర సుధాకర్‌లు ఇండియన్ పోలీసు మెడల్‌లకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గురువారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీ దుగా ఇండియన్ పోలీసు మెడల్‌ను ఇద్దరు అధికా రులు ప్రశంసా పత్రాలతో పాటు మెడల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ రామ్ ప్రకాశ్‌తో పాటు రాష్ట్రంలోని పలువురు దయాశీల, సుధాకర్‌లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.




సీఎం చేతుల మీదుగా మెడల్ పొందుతున్న దయాశీల, సుధాకర్

వరాలనిచ్చే తల్లీ.. 'వరలక్ష్మి..'

- నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు
- ఇంటింటా, ఆలయాల్లో వ్రతాల ఆచరణ

7లో..



రుచి లేని ఆహారం ఎలా తినాలి?

● కాకతీయ యూనివర్సిటీ మెస్ వద్ద విద్యార్థుల ఆందోళన ● రిజిస్ట్రార్ మల్లారెడ్డితో వాగ్వాదం

కేయూక్యాంపస్, ఆగస్టు 15: కాకతీయ యూనివర్సిటీ మెస్‌లో రుచి లేని ఆహారాన్ని పెడుతున్నారని ఆరోపిస్తూ గురువారం కామన్ మెస్ ఎదుట విద్యార్థులు ఆందోళనకు దిగారు. వర్సిటీ ఉన్నతాధికారులకు వ్యతిరేకంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సెక్రటరీ మంద శ్రీకాంత్ నేతృత్వంలో బైఠాయించి నిరసన చేశారు. వంట పాత్రలు, ఖాళీ ప్లేట్లు, మెస్ డబ్బాలతో కామన్ మెస్ నుంచి వర్సిటీ మొదటి గేటు వరకు ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. 10 రోజుల కిందటే వర్సిటీ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఉడకని అన్నం విద్యార్థులు తినలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.


కేయూ మెస్ వద్ద భోజనం డబ్బాలతో నిరసన చేస్తున్న విద్యార్థులు


రిజిస్ట్రార్ మల్లారెడ్డితో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ సెక్రటరీ మంద శ్రీకాంత్, తదితర విద్యార్థులు

విషయం తెలుసుకున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి, హాస్టల్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌లు విద్యార్థులను సముదాయించారు. మెస్‌లో నాణ్యత పెంపొందించేలా విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ వర్సిటీ అధ్యక్షుడు పురుషోత్తం, సాయికుమార్, ఉపాధ్యక్షుడు బిరెడ్డి జస్వంత్, సహాయకార్యదర్శి పరిమిళ, కుమ్మరి శ్రీనాథ్, వివేక్, రత్నం, అఖిల్, హాతిరాం, రత్నాకర్, హరిస్పాటిల్, భరద్వాజ్, ప్రవీణ్, నాగు, కల్యాణ్, పృథ్వీరాజ్, వేణు, రాకేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి

ఎల్కతుర్తి, ఆగస్టు 15: ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన మంతుర్తి అనిల్ (30)అనే లారీ డ్రైవర్ మద్యం మత్తులో పురుగుల మందు తాగగా గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ రాజ్‌కుమార్ తెలిపారు. మృతుడు రెండు సంవత్సరాలుగా మద్యానికి బానిసై ఇంటి వద్దనే ఉంటున్నాడు. కాగా, ఈ నెల 10వ తేదిన అతిగా మద్యం సేవించి మద్యం మత్తులో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. ఇంటికి వచ్చిన అనిల్ అపస్మారక స్థితిలోకి వెళ్లగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ అనిల్ మృతి చెందాడు. మృతుడి తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

విజిలెన్స్‌లు.. విచారణలు..

● కేయూలో అవినీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి ● ఇద్దరు మాజీ వీసీలు, రిజిస్ట్రార్ మల్లారెడ్డి అర్హతలపైనా విచారణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కాకతీయ యూనివర్సిటీ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఆధ్యాపకుల నియామకాలలో అవినీతి, అక్రమాలతోపాటు కోట్లాది రుపాయల యూనివర్సిటీ భూముల అక్రమణలు, నిధులు దుర్వినియోగంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ వీసీలపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అలాగే విద్యార్హతలపై ప్రస్తుత రిజిస్ట్రార్‌పై విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయటం కేయూలో కలకలం రేపుతోంది. మరోవైపు కేయూకు పూర్తిస్థాయి పాలక మండలి నియామకంతో పాటు వైస్ చాన్సలర్ నియామకం కోసం సెర్చ్‌కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఇక్కడివరకు బాగానే ఉన్నప్పటికీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పీహెచ్‌డీ అడ్మిషన్ల వివాదంపై ఎటూ తేల్చకపోవటంతో విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

మాజీ వీసీలపై విజిలెన్స్

2013-15లో కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌గా పనిచేసిన వెంకటరత్నంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయడం కేయూలో కలకలం రేపుతోంది. 2013లో వీసీగా ఉన్న వెంకటరత్నం అప్పటి ప్రభుత్వం అనుమతి లేకుండా కాకతీయ యూనివర్సిటీలో కనీస కాల పరిమితి కలిగిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయటంపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో హైదరాబాద్ విజిలెన్స్ అధికారుల ఆదేశాల మేరకు వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈనెల 12వ తేదీన మాజీ వీసీ వెంకటరత్నంకు నోటీసులు పంపించారు. ఈనెల 16వ తేదీ శుక్రవారం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన డాక్యుమెంట్లతో వరంగల్‌లోని విజిలెన్స్ కార్యాలయానికి రావాలని ఆ నోటీసులో సూచించారు. దీంతో పదేళ్ల కిందట రెగ్యులరైజ్ చేసిన సంఘటనకు సంబంధించి ప్రభుత్వం విజిలెన్స్‌వ విచారణకు ఆదేశాలు జారీ చేయటం కేయూలో కలకలం రేగుతోంది. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వైస్‌చాన్సలర్‌గా పనిచేసిన రమేష్‌పై పలు ఆరోపణలు రావటంతో ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. మే 21న కేయూ వైస్ చాన్సలర్‌గా ఉద్యోగ విరమణ చేయనుండగా, ప్రభుత్వం మే 18వ తేదీనే రమేష్‌పై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయటం యూనివర్సిటీలో తీవ్ర కలకలం రేగింది.

రిజిస్ట్రార్‌పై విచారణ

కేయూ ప్రస్తుత రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ప్రొఫెసర్ మల్లారెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అనుభవం, అర్హతలు లేకుండానే అసోసియేట్ ప్రొఫెసర్‌గా కేయూ నియమించిందని, అప్పటి అధికారులు నిబంధనలను ఉల్లంఘించి పదోన్నతి కల్పించారని హనుమకొండకు చెందిన కేఎన్.రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, ఉన్నతావిద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. రిజిస్ట్రార్‌గా మల్లారెడ్డికి ఎలాంటి టీచింగ్ అనుభవం, అర్హతలు లేవని, దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. దీనిపై విచారణ చేపట్టాలని ప్రభుత్వం కేయూ ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్‌ను ఆదేశించింది. దీంతో రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై వాకాటి కరుణ విచారణ చేపట్టనున్నారు. ఇలా.. వరుసగా కేయూలో అక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుండటంతో చర్చనీయాంశంగా మారింది.

ఈసీ, వీసీ నియామకాలు, సమస్యలపై దృష్టి

కాకతీయ యూనివర్సిటీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ప్రధానంగా కాకతీయ యూనివర్సిటీకి పూర్తిస్థాయి పాలక మండలి(ఈసీ)ని ఇటీవలే ప్రభుత్వం నియమించింది. కేయూకి ఈసీ రావటంతో పాటు ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ అధ్యక్షతన ఇటీవల హైదరాబాద్‌లో కేయూలోని సమస్యలపై ఈసీ చర్చించింది. పీహెచ్‌డీ అడ్మిషన్లను కొనసాగించాలని నిర్ణయించారు. అయితే ఈసీతో పాటు శాశ్వత వైస్‌చాన్సలర్‌ను కూడా నియమించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీని కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసేందుకు ఈసీ నుంచి ఒకరిని సూచించాలని ప్రభుత్వం కోరింది. త్వరలోనే సెర్చ్ కమిటీ వేసి కేయూకి వైస్ చాన్సలర్‌ను కూడా నియమించే అవకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది.

విద్యార్థుల సమస్యలు

కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పీహెచ్‌డీ అడ్మిషన్లపై త్వరగా తేల్చాలని విద్యార్థులు కోరుతున్నారు. హస్టళ్లలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరుతున్నారు. అలాగే హస్టళ్ల స్లాబ్‌పై నుంచి ఫ్యాన్ ఊడిపడటం, బిచ్చులు విరిగి పడటంతో విద్యార్థినులకు గాయాలయ్యాయి. ఇలాంటి సంఘనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల కోరుతున్నారు. వీటిపై కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆరోపణలు ఇవీ..

- కాకతీయ యూనివర్సిటీకి కేటాయించిన భూముల్లో వందల ఎకరాల భూములు అధికారుల నిర్లక్ష్యంతో కబ్జాకోరుల్లోకి వెళ్లాయి. కేయూకు సంబంధించిన 229 సర్వే నెంబరులో కేయూ ఉద్యోగులతో పాటు మరికొంతమంది సుమారు 12ఎకరాల భూములను అక్రమంగా కబ్జా చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. దీనిపై విద్యార్థులు, అధ్యాకులు ఆందోళన చేయటంతో 13మందికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
- పీహెచ్‌డీ అడ్మిషన్లలో అక్రమాలు జరిగాయని 2023 సెప్టెంబరు నెలలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఇప్పటి వరకు పీహెచ్‌డీ అడ్మిషన్లలో జరిగిన అక్రమాలపై యూనివర్సిటీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.
- ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఫీజుల పేరుతో సుమారు రూ.5కోట్లు స్వాహా చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అలాగే కేయూలో అడ్జంట్ ప్యాకల్టీ (అనుబంధ అధ్యాపకులు)ని నిబంధనలకు విరుద్ధంగా నియమించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- సెలక్షన్ కమిటీ లేకుండా కేయూలో 2023 జనవరి 30న 12మందిని, మార్చిలో నలుగురిని కలిపి మొత్తం 16మందిని పాలక మండలి అనుబంధ అధ్యాపకులుగా నియమించటంపై విమర్శలు ఉన్నాయి.
- కేయూలో సీడ్‌మనీ పేరుతో నకిలీ పరిశోధన ప్రాజెక్టులతో రూ.20లక్షలకు పైగా నిధులు స్వాహ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరుగురు ప్రొఫెసర్లతో కలిసి సీడ్‌మనీ పేరుతో జరిగిన ఈ అక్రమాలపై విచారణ జరిపించాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్ (అకుట్) బృందం డిమాండ్ చేసిన స్పందన లేదు.
- మెస్ బిల్లుల పేరుతో యూనివర్సిటీలో రూ.2.50కోట్ల స్కామ్ జరిగినట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై ఫిర్యాదులు వచ్చిన గత వీసీ పట్టించుకోలేదనూ ఆరోపణలు ఉన్నాయి.
- కేయూ పరిధిలో మొత్తం 24 ఫార్మసీ కాలేజీలు ఉన్నాయి. అయితే గత విద్యాసంవత్సరం 12 కాలేజీలు డీఫార్మసీ కోర్సును ప్రవేశపెట్టేందుకు అనుమతులు కోరుతూ యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోగా, వీటిలో ఆరు ఫార్మసీకాలేజీలకు మాత్రమే అర్హత ఉండగా, మిగతా ఆరు కాలేజీలకు ఎలాంటి అనుబంధ వైద్యశాలలు లేకపోయినప్పటికీ యూనివర్సిటీ అనుమతులు ఇవ్వటం వివాదస్పదంగా మారింది.
- అసోసియేట్ ప్రొఫెసర్ల, సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

కొత్తపల్లి పంచాయతీలో ఎగరని జెండా

విస్మరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి


కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

కొత్తగూడ, ఆగస్టు 13 : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీలో జాతీయ జెండా ఎగరలేదు. కార్యదర్శి విస్మరించడంపై గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పంద్రాగస్టును పురస్కరించుకొని గురువారం అన్ని కార్యాలయాల్లో జాతీయ జెండాను అధికారులు ఎగురవేశారు. అయితే కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మాత్రం ఎగురవేయలేదు. ఈ సమాచారంతో జీపీ కార్యాలయం నుంచే పంచాయతీ కార్యదర్శి స్వాతికి ఫోన్‌చేసి వివరణ కోరగా, తన తల్లి అనారోగ్యంతో ఉండగా ఆస్పత్రికి వచ్చినట్లు పేర్కొన్నారు. జీపీ ఆవరణలో ఉండే పాఠశాల జెండానే గ్రామపంచాయతీ జెండాగా భావించామని, జీపీ ఖర్చులతో స్కూల్ జెండానే ఎగురవేశామని కార్యదర్శి వివరించారు. పాఠశాల ఉపాధ్యాయుడు సువర్ణపాక జగ్గారావును వివరణ కోరగా స్కూల్ ఖర్చులతోనే ఉపాధ్యాయులే ఆవిష్కరించారని పేర్కొన్నారు. కాగా, 12గంటల తర్వాత జెండాను గ్రామ ప్రత్యేకాధికారి, ఎదుళ్లపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుమ్మడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించినట్లు జీపీ కార్యదర్శి వివరించారు. ఈ విషయమై ఎంపీవో రామకృష్ణను వివరణ కోరగా, స్థానిక కార్యదర్శి సెలవులో ఉన్నారని, అయినా ప్రత్యేకాధికారి జెండావిష్కరణ చేయాలని పేర్కొన్నారు. ఎంపీడీవో రవీంద్రప్రసాద్‌ను వివరణ కోరగా కార్యదర్శికి ఎవరూ సెలవు ఇవ్వలేదన్నారు. ఇదిలా వుండగా, జాతీయ జెండాను అవమానించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కింద పడ్డ జాతీయ జెండా

డోర్నకల్ ఎంపీడీవో కార్యాలయంలో ఘటన


డోర్నకల్‌లో నేలవాలిన జాతీయ జెండా

డోర్నకల్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయా జెండాకు అవమానం జరిగింది. డోర్నకల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం జాతీయ జెండాను మండల ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి ఎగురవేశారు. జెండాను ఎగురవేసిన తర్వాత తాడును వదిలివేయడంతో జెండా నేలపై పడింది. రెండు సెకన్ల తర్వాత జరిగిన పొరపాటును గ్రహించిన ప్రత్యేక అధికారి నర్సింహామూర్తి, ఎంపీడీవో శ్రీనివాసరావు వెంటనే తాడును లాగి మళ్లీ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజలు, నాయకుల సమక్షంలోనే ఈ ఘటన చోటు చేసుకోవడంతో అందరు అవాక్కయ్యారు. జాతీయ జెండా నేలపై పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు

వరంగల్ క్రైం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం షాపులను బంద్ నేపథ్యంలో పలు మద్యం వ్యాపారులు బెల్టు షాపులతో ఒప్పందం చేసుకున్నారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత జంట నగరాల్లోని పలు మద్యం షాపుల నుంచి రూ.లక్షల విలువచేసే మద్యాన్ని బెల్టు షాపులకు తరలించారు. గురువారం అధిక ధరలకు విక్రయించేందుకు పలువురు బెల్టుషాపుల్లో నిల్వ చేసినట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వడ్డెపల్లిలో పెసరు రాజ్‌కుమార్ నివాసంలో నిల్వ ఉంచిన రూ.77వేల మద్యం, వడ్డెపల్లి ప్రాంతంలోని మరో చోట ఎం.రమాదేవి నివాసంలో రూ.50వేల మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం సుబేదారి పోలీసులకు అప్పగించారు. కాగా, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాకరాసికుంటకు చెందిన రాజు నివాసంలో రూ.2లక్షల 86వేల మద్యం స్వాధీనం చేసుకున్నారు. రాజును విచారణ నిమిత్తం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ధృవీకరించారు.


పెద్దతండాలో ఏర్పాటుచేసిన గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహం

గిరిజన బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

రాష్ట్రంలోనే తొలిసారి పెద్దతండాలో ప్రారంభం

పర్వతగిరి, ఆగస్టు 15: ఇన్నాళ్లూ బతుకమ్మతల్లి విగ్రహాలనే చూశాం. నెత్తిన బతుకమ్మతో తల్లి నడుస్తుండగా పక్కన తన కూతురిని సైతం బతుకమ్మ చేతబూని తీసుకెళ్లే విగ్రహాలున్నాయి. కానీ, గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు గిరిజనులు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని పెద్దతండాకు చెందిన గిరిజనులు ప్రతీఏటా తీజ్ పండుగ ఉత్సవాలను జరుపుకుంటుంటారు. దీనిలో భాగంగా గోదుమ బుట్టలను తీసుకెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. హిందువులు బతుకమ్మలను నిమజ్జనం చేసే చోట బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటుచేసి అక్కడ బతుకమ్మలతో ఆడిపాడి అనంతరం నిమజ్జనం చేస్తారు. అచ్చం అదేవిధంగా బతుకమ్మ ఆడడానికి గాను పెద్దతండావాసులు గిరిజన బతుకమ్మ తల్లి వేషధారణలో ఉన్న విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారుచేయించారు. గిరిజన వేషధారణలో తల్లి నెత్తిన గోదుమ బుట్ట (తీజ్)ను ఎత్తుకోగా, పక్కన కూతురు చేత్తో తీజ్‌బుట్టను పట్టుకుని నడుస్తున్నట్టుగా ఉంది. తండావాసులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని గురువారం ప్రారంభించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా గిరిజన బతుకమ్మ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడంతో పలువురు వచ్చి ఆసక్తిగా తిలకిస్తున్నారు.

ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వేణుగోపాల్‌గౌడ్

వడ్డెపల్లి, ఆగస్టు 15 : సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా హనమకొండ పట్టణానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న వేణుగోపాల్‌గౌడ్ బహు జనుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారు. ఈ నెల 18న హైదరా బాద్‌లోని రవీంద్రభారతిలో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న సర్దార్ సర్వాయిపాపన్న జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వేణుగోపాల్‌గౌడ్‌కు అవకాశం లభించింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

మూడో విడత రుణమాఫీ విడుదల

వరంగల్ వ్యవసాయం, ఆగస్టు 15: రాష్ట్ర ప్రభుత్వం మూడో విడత రుణమాఫీ చేసింది. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 44.462 మంది రైతులకు రూ.735.29కోట్ల రుణం మాఫీ అయింది. కాగా, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత విడతల వారిగా రుణ మాఫీ చేస్తూ వచ్చింది. ఇప్పటికే మొదటి విడుతలో రూ.లక్ష, రెండో విడతలో లక్షన్నర వరకు రుణమాఫీ చేసింది. గురువారం చివరగా మూడో విడతలో రూ.రెండు లక్షల వరకు రుణమాఫీని ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో రుణమాఫీ ఇలా..

జిల్లా	అకౌంట్లు	కుటుంబాలు	రూ.కోట్లలో
హనుమకొండ	9506	7451	రూ.122.40
వరంగల్	9378	6843	రూ.112.51
భూపాలపల్లి	7670	6258	రూ.103.75
జనగామ	11064	8759	రూ.145.33
మహబూబాబాద్	14253	11322	రూ.188.00
ములుగు	4833	3829	రూ.63.30

మహమూద్‌పట్నంలో ధరలు తగ్గడంతో పారబోసిన బెండకాయలను చూపుతున్న ఎల్లయ్య



రూ.2.25కు కిలో బెండకాయ..!

రవాణాచార్జీలు రావని చెల్కవద్దనే పారబోసిన రైతు

కేసముద్రం (మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 15: బెండకాయ సాగు చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కకపోవడంతో తన చెల్కవద్దనే పారబోసి న ఘటన గురువారం చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని మహమూద్‌పట్నంలో ఏశబోయిన ఎల్లయ్య ఎకరం విస్తీర్ణం లో బెండకాయ, మరో ఎకరంలో వంకాయ సాగు చేస్తున్నాడు. బెండకాయలు విక్రయించేందుకు హోల్‌సేల్ వ్యాపారికి ఫోన్‌చేయగా 22 కిలోల బస్తాను కిలో రూ.2.25ల చొప్పున రూ.50లకు అడిగాడు. దీంతో అసహనంతో రెండు క్వింటాళ్ల బెండకాయలను తనచెల్క వద్ద పారబోశాడు. అలాగే 22 కిలోల వంకాయలను రూ.220కి అడుగుతున్నారని వాపోయాడు. ఈ ధరలతో కూలీలు, రవాణా ఖర్చులు రావని చెల్కవద్దనే పారబోసినట్లు ఎల్లయ్య తెలిపాడు.

వరాలనిచ్చే తల్లీ.. 'వరలక్ష్మి..'

● నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు
● ఇంటింటా, ఆలయాల్లో వ్రతాల ఆచరణ



వరంగల్ కల్చరల్, ఆగస్టు 15: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతానికి మహిళలందరూ సిద్ధమయ్యారు. ఈ మేరకు నగరంలోని పలు ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మిని కొలుస్తారు. అమ్మవారి వ్రతాన్ని శ్రావణ మాసంలో వివాహమైన మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించుకుంటారు. హిందూ మహిళలు తమ సౌభాగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన మార్గాన్ని ఉపదేశమించమని పార్వతి దేవి పరమ శివుడిని కోరగా వరలక్ష్మి వ్రతం గురించి పరమశివుడు వివరించగా ప్రతీ ఏడాది ముత్తైదువలం దరు ఈ వ్రతాన్ని ఆచరించుకోవాలని తెలిపాడని నానుడి. అష్టలక్ష్మి ఆరాధన ఎంతటి ఫలమిస్తుందో.. వరలక్ష్మి వత్రం చేపట్టడం కూడా అంతే ఫలాన్నిస్తుందని ధార్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి.

ఆలయాల్లో సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు

శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం రోజున సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించుకోవడానికి ఎంజీఎం సెంటర్‌లోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సందర్భంగా నగరంలోని శ్రీభద్రకాళి ఆలయం, బట్టలబజార్‌లోని శ్రీవెంకటేశ్వర ఆలయం, వరంగల్ చౌరస్తాలోని గీతాభవన్, స్టేషన్‌రోడ్డులోని ఆకారపువారి గుడి, వాసవీమాత దేవాలయం, హంటర్‌రోడ్డులోని శ్రీసంతోషిమాత దేవాలయం, ములుగురోడ్‌లోని దత్తక్షేత్రంతో పాటు పలు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

పూజా సామగ్రితో సర్వం సిద్ధం

నూతన వస్త్రాలు ధరించి వ్రతానికి కావాల్సిన పూలు, పండ్లు, ప్రసాదాలు, తమలపాకులు, గాజులు, పోక కర్జూరపండ్లు, జాకెట్ ముక్కలు, కొబ్బరికాయలు, రక్షా తోరణాలు, కలశముతో ఏర్పాటు చేసుకొని మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించుకుంటారు. వ్రతం అనంతరం బంధు మిత్రులను ఇరుగు పొరుగు వారిని పసుపు కుంకుమ బొట్టు కోసం పిలిచి వాయినాలు ఇచ్చి ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పొందుతారు.

పూలు, పండ్లకు భలే గిరాకీ..

వరలక్ష్మి వ్రతం అనగానే మొదట గుర్తుకొచ్చేది పూలు, పండ్లు, కొబ్బరికాయలు. ప్రతీ ఒక్కరు వ్రతానికి కావల్సిన పూలు, పండ్లను కొనుగోలు చేస్తారు. ఇప్పటికే పూల ధరలు అధికంగా ఉండడం.. దీనికి తోడు వరలక్ష్మి వ్రతం కావడంతో చామంతి కిలో రూ.400, గులాబీ కిలో రూ.300, లిల్లీ పూలు కిలో రూ.300, మల్లెపూలు కిలో రూ.800 అధిక ధరలు పలుకుతున్నాయి. అరటిపండ్లు కూడా డజన్‌కు రూ.60 నుంచి రూ.80 వరకు పలుకుతున్నాయి. బత్తాయి, ఆపిల్, దానిమ్మపండ్లు సీజన్ ప్రారంభం కావడంతో సైజును పట్టి విరివిగా మార్కెట్లో అందరికి అందుబాటులో ఉన్నాయి. వరలక్ష్మి వ్రతాలు కావడంతో పెద్దసంఖ్యలో మహిళలు పూజా సామగ్రి కొనుగోలుతో మార్కెట్‌లోని ప్రాంతాలు కిటకిటలాడాయి.



విద్యార్థి అదృశ్యం

మట్టెవాడ, ఆగస్టు 15: వరంగల్ వేణుగోపాలస్వామి గుడి ప్రాంతంలో నివాసముంటున్న దేవేందర్ కుమారుడు పుల్లూరి శ్రీదత్త బుధవారం సాయంత్రం ఇంటి నుంచి దేశాయిపేట గ్రౌండ్‌లో ఆడుకుంటానని వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో తండ్రి దేవేందర్ గురువారం మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మట్టెవాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ వేణుగోపాలస్వామి రోడ్డులో నివాసముంటున్న దేవేందర్ కుమారుడు పుల్లూరి శ్రీదత్త పోచమ్మమైదాన్‌లోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్నాడు. ఆగస్టు 14వ తేదీ సాయంత్రం శ్రీదత్త దేశాయిపేట గ్రౌండ్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాలుడి ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేకంగా గాలిస్తున్నట్లు తెలిపారు. బాలుడి ఆచూకి కనిపిస్తే సమాచారం ఇవ్వాలని మట్టెవాడ పోలీసులు తెలిపారు.


జెండా వందనం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్


కూరగాయల మార్కెట్‌లో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ ఇక్బాల్


సీకేఎం ఆస్పత్రిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ జి.షర్మిల


అండర్‌బ్రిడ్జి వద్ద జాతీయజెండాను ఎగురవేసిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య


జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఈవో శేషు భారతి

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన బొమ్మినేని రవిందర్‌రెడ్డి


అర్బన్ బ్యాంక్‌లో జెండా ఆవిష్కరించిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు


ఉర్సుగుట్టలోని ఎంజేపీ గురుకుల బాలికల పాఠశాలల వేడుకల్లో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి

వరంగల్ సిటీ, ఆగస్టు 15: వరంగల్ నగరంలో వాడవాడలా 78 వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాశిబుగ్గలో ఇందిరాగాంధీ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్, కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, గుండేటి నరేంద్రకుమార్‌పాల్గొన్నారు. వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవిందర్‌రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాశిబుగ్గ ఓసిటీ రోడ్‌లోని వరంగల్ అర్బన్ కో ఆపరేటీవ్ బ్యాంక్‌లో చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఆ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● వరంగల్ కల్చరల్ : భద్రకాళి అమ్మవారి దేవాలయంలో ఆలయ ఈవో శేషు భారతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు భద్రకాళి శేషు, చెప్పల నాగరాజు శర్మ, అర్చక బృందం,సూపరింటెండెంట్ అద్దంకి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ, ధర్మాదాయ శాఖ ధార్మిక భవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రాయల సునీత జాతీయ జెండాను ఎగరవేశారు. దేవాదాయ సూపరింటెండెంట్లు, ఇన్‌స్పెక్టర్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● వరంగల్ చౌరస్తా: ఇంతేజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది సెల్యూట్ చేస్తూ జాతీయ గీతాన్ని ఆలాపించారు. వరంగల్ చౌరస్తాలోని ఆటో స్టాండ్, బ్యాంకుల వద్ద, పాత బీట్ బజార్‌లో, బార్దాన్ గల్లీ, రైల్వేగేటు వద్ద, పిన్న వారి స్ట్రీట్, బట్టల బజార్‌లో, బంగారు వర్తక సంఘం ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య భవన్, ఐరన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ట్రాలీ అసోసియేషన్ అడ్డాల వద్ద జాతీ య జెండాలను ఎగరవేశారు.

● ఖిలావరంగల్ : జిల్లా రవాణా కార్యాలయంలో అధికారి గంధం లక్ష్మి జాతీయ జెండాను ఎగరవేశారు. ఖిలావరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో బండి నాగేశ్వర్‌రావు జాతీయజెండాను ఎగరవేశారు. ఖిలావరంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ జాతీయఎండాను ఎగురవేశారు. ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్ జాతీయజెండాను ఎగు రవేశారు. శివనగర్‌లో నాగుర్ల వెంకన్న జాతీయజెండాను ఎగురవేశారు. అలాగే 18, 34,35, 37, 38 డివిజన్‌లలో కార్పొరేటర్లు వస్కుల బాబు, సోమిశెట్టి ప్రవీణ్, దిడ్డి కుమారస్వామి, వెల్పుగొండ సువర్ణ-సురేష్, బైరబోయిన ఉమా-దామోదర్‌యాదవ్, జాతీయజెండాలను ఎగురవేశారు. కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ 18వ, డివిజ న్‌లో జాతీయ జెండాను ఎగరవేశారు. 35వ, డివిజన్ శివనగర్‌లో కాంగ్రెస్ నాయకుడు కొత్తపెల్లి శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. 37వ, డివిజన్ తూర్పు కోటలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి బెడిద వీరన్న ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు బోయిన దూడయ్య జాతీయజెండాను ఎగురవేశారు. శివనగర్‌లోని డాన్‌బాస్కో నవజీవన్ వీధిబాలల పాఠశాలలో జాతీయజెండాను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్మన్ మండల పరశురాములు ఎగురవేశారు. శివనగర్‌లోని తమ్మెరభవన్‌లో స్వాతంత్ర్య వేడుకల లో భాగంగా జిల్లా కార్యదర్శి మేకల రవి ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగురవేశారు. 39వ, డివిజన్ పెరకవాడలోని కాకతీయ పరపతి సంఘం అధ్యక్షుడు ముత్తినేని శ్రీనివాస్ జాతీయజెండాను ఎగురవేసి స్వీట్లను పంపిణీ చేశారు. 38వ, డివిజన్ ఖిలా వరంగల్ ముదిరాజ్‌భవనంలో కులపెద్ద బోళ్ళ సారంగపాణీ జాతీయజెండాను ఎగురవేశారు. తూర్పుకోటలో రిటైర్డు, సీనియర్ ప్రధానోపాధ్యాయులు అంకతి వీరస్వామి,సిరబోయిన ఎల్లయ్యలకు ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిమళ్ళ మహేష్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు శాలువా,పూల మాలతో ఘనంగా సన్మానించారు అలాగే 35వ, డివిజన్ పుప్పాలగుట్టలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వైట్ల గణేష్ స్వా తంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయజెండాను ఎగురవేశారు.

● 34వడివిజన్ శివనగర్ అండర్‌బ్రిడ్జి వద్ద ఎమ్మెల్సీ, బస్వరాజు సారయ్య, మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ ఆధ్వర్యంలో జాతీయ జెం డాను ఎగరవేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కార్పొరేటర్ గుండేటి నరేందర్ పాల్గొన్నారు.

● గిర్మాజీపేట : వరంగల్ రైల్వే పోలీసు స్టేషన్‌లో సీఐ జి.నరేష్, ఆర్‌పీఎఫ్ థానాలో సీఐ టి.ఎస్.ఆర్.కృష్ణలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రిలో సూపరిండెంట్ డాక్టర్ జి.పద్మావతి జాతీయ జెండాను ఎగురవేశారు. సీకేఎం ప్రసూతి ఆస్పత్రిలో సూపరిండెంట్ డాక్టర్ జి.షర్మిల పతాకాన్ని ఎగురవేశారు. వరంగల్ ప్లాటీనం జూబ్లీ హై స్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రిన్సిపాల్ జగదీష్ జాతీయ జెండాను ఎగురవేయగా, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీ విశ్వేశ్వరయ్య సంస్కృతాంధ్ర కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.సతీష్ ఆధ్వర్యంలో జరిగిన దేశ స్వాతంత్ర్య వేడుకల్లో కళాశాల కమిటీ చైర్మన్ ఆకారపు హరీష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 27వ డివిజన్‌లోని యాకుత్‌పురా, గిర్మాజీపేట పాతకూరగాయల మార్కెట్, ఎల్‌వీఆర్ నగర్ కొండా పటేల్ కాలనీలో కాంగ్రెస్ నేత మీసాల ప్రకాష్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. అండర్ బ్రిడ్జి సమీపంలోని తెలంగాణా ఆటోడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన దేశ స్వాతంత్ర్య వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ జెండా ఎగురవేశారు. వెంకట్రామ జంక్షన్ సమీపంలోని బేతెస్థ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ కరుణ్ శ్రవణ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు.

● కరీమాబాద్ : అండర్ రైల్వేగేటు 32,33,39,40 డివిజన్లలో ఉర్సు, కరీమాబాద్, సాకరాశికుంట, ఎస్ఆర్ఆర్‌తోట ఏకశిలానగర్ ప్రాంతంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 40వ డివిజన్‌లోని అంకంవాడ కమ్యూనిటీ హాల్లో కాంగ్రెస్ నాయకుడు దాసి రాందేవ్ జెండా ఎగురవేసి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ గౌతం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మరవి, సిద్ధం రాజు, మరుపల్ల రవి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. కరీమాబాద్ బురుజు వద్ద సమీ అక్మల్ ఆధ్వర్యంలో గోల్డెన్ జిమ్ సెంటర్ భవనంలో, కరీమాబాద్, ఆయా డివిజన్లలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉర్సు బైపాస్ రోడ్డులో గల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ నరేంద్ర జెండా ఆవిష్కరణ గావించారు.

● మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పి.మల్లయ్య ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ భవనంపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్సైలు చందర్, శ్రీకాంత్, సురేష్, ఏఎస్సైలు పాల్గొన్నారు.

● మట్టెవాడ : వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వరంగల్ ఎన్‌టీఆర్ రోడ్‌లో గల సంఘం భవనంలో స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండానుమాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు ఎగురవేశారు. గ్రేటర్ వరంగల్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. 24వ డివిజన్ మట్టెవాడలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జెండాను ఎగురవేశారు. అలాగే పాపయ్యపేట చమన్‌లో కాంగ్రెస్ నాయకుడు షేక్ రెహమాన్ ఆధ్వర్యంలో వేడుకలు జరుగగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ లీగల్‌సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ పాల్గొని జెండా వందనం చేశారు. కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ జేబీఎన్ రోడ్డు వరంగల్ చౌరస్తా అడ్డా వద్ద 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పనా నవీన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. యూనియన్ సభ్యులు సదానందం, వివ, సంతోష్ గౌడ్, యాసీన్, అఫ్జల్‌పాషా, మోహన్‌నాయ పాల్గొన్నారు.

● పోచమ్మమైదాన్: నగరంలోని మూడో డివిజన్ పైడిపెల్లిలో స్థానిక కార్పొరేటర్ జన్ను షిభారాణిఅనిల్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కొత్తగూడెం, మధ్యగుడెం, ఆరెపల్లి, కొత్తపేట విలీన గ్రామాలలో స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్నారు. వరంగల్ దేశాయిపేటలోని ఎస్ఆర్ భవన్‌లో ట్యానరీ, లెదర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. కేంద్ర వెజ్‌బోర్డు మాజీ చైర్మన్ జన్ను జకర్యా ముఖ్య అతిథి గా హాజరై జెండా ఆవిష్కరించారు. వరంగల్ పోచమ్మమైదాన్‌లోని రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ బి.సైదులు జెండా ఆవిష్కరించారు.

● నగరంలో 22వ డివిజన్, పోచమ్మమైదాన్, రామనాథపురి, శాంతినగర్, కొత్తవాడ, వాసవి కాలనీ తదితర ప్రాంతాలలో జరిగిన వేడుకలకు స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు.

● శంభునిపేట : రంగశాయిపేటలో గల వరంగల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయ స్థలంలో జెండా పండుగ నిర్వహించారు. కార్యక్రమానికి తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిదిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్‌లు దిడ్డి కుమారస్వామి, మరుపల్ల రవి, టి రమేష్ బాబు, కుందారపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

● మామునూరులోని టీజీఎస్‌పీ ఫోర్త్ బెటాలియన్‌లో వేడుకలు నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ బి రామ్‌ప్రకాశ్ ముఖ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిబ్బందికి ప్రశంసాపత్రాలు అఅందించారు. అసిస్టెంట్ కమాండెంట్‌లు కృష్ణప్రసాద్, శ్రీనివాస్, ఆర్ఐలు చంద్రన్న, వేంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, అశోక్, కృష్ణ పాల్గొన్నారు. మామునూరు బెటాలియన్‌లోని పోలీసు శిక్షణా కళాశాల (పీటీసీ)లో ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఏసీపీ తిరుపతి పాల్గొన్నారు. మామునూరు పోలీసు స్టేషన్‌లో జరిగిన ఖిలా వరంగల్ పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కేడల జనార్ధన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. 1వ డివిజన్‌లోని శంభునిపేట జంక్షన్, పలు కాలనీలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేటర్ పోశాల పద్మస్వామి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ కామర్స్ అధ్యాపకులు టి శ్రీనివాసులు చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వీరాంజన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ డి సంపత్ కుమార్ జెండా ఎగురవేశారు. రంగశాయిపేటలోని పాఠశాలలు, పలు కాలనీలలో జరిగిన వేడుకల్లో స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనపూర్ణచందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బీజేపీ డివిజన్ కార్యాలయంలో జిల్లా నాయకులు కర్నె రవీందర్ జెండా ఎగురవేశారు. 43వ డివిజన్‌లోని నవోదయా విద్యాలయం, మామునూరు, ఫించన్‌పూర్, తిమ్మాపూర్, గణేష్ నగర్, రాంగోపాలపూర్ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ ఈదురు అరుణవిక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డివిజన్‌లోని విలీన గ్రామాలైన బొల్లికుంట, దూపకుంట, స్తంబంపల్లి, వసంతాపూర్, గాడెపల్లి గ్రామాల్లో జరిగిన వేడుకల్లో 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వాగ్దేవి కళాశాలలో జెండా పండగ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.

● మిల్స్‌కాలనీ : 36వ డివిజన్ చింతల్‌లో బల్దియా డిప్యూటీ మేయర్ షేక్ రిజ్వాన షమీమ్ మసూద్ జెండాను ఎగురవేశారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడుగంట రవికుమార్ జెండాను ఎగురవేసి కార్యాకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. చింతల్‌లోని ఖిలావరంగల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజు జెండాను ఎగురవేసి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు.




రంగశాయిపేటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నన్నపునేని నరేందర్


జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ జన్ను షిభారాణిఅనిల్


జాతీయజెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ గందె కల్పన నవీన్


మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో వందన సమర్పణ చేస్తున్న సీఐ


జాతీయ జెండా ఎగురవేస్తున్న మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు


శ్రీకాంత్, ఎస్సై


రమేష్, ఇన్‌స్పెక్టర్


రాజు, ఇన్‌స్పెక్టర్


సత్యనారాయణ, ఏసీపీ


రాజగోపాల్, ఇన్‌స్పెక్టర్


నందిరాం నాయక్, ఏసీపీ


ఫణి కుమార్, తహసీల్దార్


వాసంతి, డీఈవో వరంగల్


మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న వరంగల్ డీటీడీవో సౌజన్య


వీరగోని వేణు హోం గార్డు


పీటర్ హెడ్‌కానిస్టేబుల్


భాస్కర్ హెడ్‌కానిస్టేబుల్


ఆనంద్, హెడ్ కానిస్టేబుల్, సురేష్ కుమార్, ఏసీపీ


నాగేశ్వర్ రావు, వ్యాఖ్యాత


అశోక్, ఫొటోగ్రాఫర్


డాక్టర్ జ్యోతి మెడికల్ ఆఫీసర్


రమణాకర్


నాగరాజు, అగ్రికల్చర్ ఆఫీసర్


జ్యోతి, ఎక్సైజ్ ఎస్సై


సుధాకర్, కానిస్టేబుల్

ప్రజా పాలనకే ప్రాధాన్యం

(5వ పేజీ తరువాయి)

చొప్పున మొత్తం 4.50 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నామని తెలిపారు.

అసెంబ్లీలోనే జాబ్ క్యాలెండర్

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న హామీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుదన్నారు. ఇప్పటికే 31 వేల మందికి ఉద్యోగ నియమాక పత్రాలను అందజేశామన్నారు. 11062 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ని విజయవంతంగా నిర్వహించామని గుర్తు చేశారు. ఉద్యోగ నియామక వయోపరిమితిని 44 నుంచి 46 ఏళ్లకు పెంచిందన్నారు. అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు.

ప్రాజెక్టుల రీ డిజైన్ల పేరుతో ఆర్థిక దోపిడీ

పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన గత సర్కార్ మహా అద్భుతాలు చేశామని గొప్పలు చెప్పుకున్నారని, వారు నిర్మించిన కాళేశ్వరం ఏమైందో వరంగల్ వాసులకు బాగా తెలుసన్నారు. ఆనాటి ప్రభుత్వం తమ జేబులు నింపుకోవడానికి ప్రాజెక్టుల రీ- డిజైన్ పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. వరంగల్ జిల్లాకు సంబంధించి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువ ద్వారా ఖరీఫ్, రబీ సీజన్‌లో స్టేజీ -1, స్టేజీ -2 ల ద్వారా 72 వేల ఎకరాలకు నీరందించామని చెప్పారు. పాకాల చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 18 వేల ఎకరాలకు సాగు నీరందించామని, 815 చెరువుల కిం 65 వేల 695 ఎకరాలకు, రబీ సీజన్‌లో 45 వేల ఎకరాలకు సాగునీరందించామన్నారు. జిల్లాలో 14 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో చెక్ డ్యాములు నిర్మించినట్లు తెలిపారు.

ధరణి పేరుతో భూ విధ్వంసం

గత ప్రభుత్వం ధరణి పేరుతో భూ విధ్వంసానికి పాల్పడిందని, ఎవరితో చర్చించకుండా రాత్రికి రాత్రే నాలుగు గోడల మధ్య రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తుల వల్ల తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల అనేక మంది రైతులు నష్టపోయాలని ఆరోపించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఇప్పటికే ధరణి పోర్టల్ వల్ల వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి కమిటీని వేసామన్నారు. త్వరలోనే దేశానికే ఆదర్శంగా ఉండేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు.

స్టాళ్లను సందర్శించిన మంత్రి

ఖిలావరంగల్‌లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించిన వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ సత్యశారదతో కలిసి సందర్శించారు. డీఆర్‌డీఏ, మెప్మా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా సంక్షేమ శాఖ, సఖి వన్‌స్టాప్ సెంటర్, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమలు, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయగా మంత్రి ఒక్కో స్టాల్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో మంత్రి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో పిండి వంటలను రుచి చూశారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా శక్తి ఎంటర్‌ప్రైస్ కార్యక్రమాల ఫొటో ఎగ్జిబిషన్ తిలకించారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, డీసీపీ రవీందర్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL శుక్రవారం 16 ఆగస్టు 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి • సంగెం • గీసుగొండ

పంద్రాగస్టును మరచిన అంగన్‌వాడీ టీచర్

వర్ధన్నపేట రూరల్, ఆగస్టు 15 : మండలంలోని నల్లబెల్లిలో పంద్రాగస్టును అంగన్‌వాడీ టీచర్ మరచిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... నల్లబెల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అంగన్‌వాడీ కేంద్రాన్ని తీయకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ జెండా ఎగురవేయాల్సిన ఐసీడీఎస్ సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవాన్ని విస్మరించడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



నల్లబెల్లిలో మూసి ఉన్న అంగన్‌వాడీ సెంటర్

గీసుగొండ పీఏసీఎస్ సీఈవో సస్పెన్షన్

గీసుగొండ, ఆగస్టు 15 : గీసుగొండ పీఏసీఎస్ సీఈవో సందెల క్రాంతికుమార్‌ను సస్పెండ్ చేస్తూ డీసీసీబీ జిల్లా అధికారి సంజీవరెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రైతు రుణమాఫీకి సంబంధించిన అర్హుల జాబితా తయారీలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను క్రాంతికుమార్‌ను సస్పెండ్ చేసినట్లు అందులో పేర్కొన్నారు. అర్హులైన 4గురి రైతులకు రుణ మాఫీ కానట్లు అధికారులు గుర్తించారు. కాగా, పీఏసీఎస్‌లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్ కోల ప్రదీప్‌కు సీఈవో ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించారు.

గురిజాలలో రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, ఆగస్టు 15 : మండలంలోని గురిజాలలో అక్రమంగా నిల్వ చేసిన 3 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ గురువారం తెలిపారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్, జనరల్ ఆఫ్ పోలీస్ సీపీ ఆనంద్ ఆదేశాల మేరకు గ్రామంలోని గోలి రవిందర్ రైసు మిల్లులో రేషన్ బియ్యాన్ని పట్టుకొని సంబంధిత అధికారులకు అప్పగించామన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్,యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడి రాజీనామా

పర్వతగిరి, ఆగస్టు 15 : బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి రాజీనామా చేశారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకంతో వరంగల్ ఎంపీ ఎన్నికల్లో మండల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాలు పలువురు నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తిపై కేసు

చెన్నారావుపేట, ఆగస్టు 15 : మండలంలోని ఈర్యతండా నుంచి అక్రమంగా గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజు సీఐ నరేష్‌రెడ్డి గురువారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే తండాకు చెందిన దారావత్ రాకేష్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై అక్రమంగా 5 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా ఎక్సైజు పోలీసులు పట్టుకున్నారు. ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రాకేష్‌పై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఎక్సైజు ఎస్సైలు రాజన్న, శార్వణి, సిబ్బంది లింగేశ్వర్, సురేందర్, వాజిద్, నాగరాజు పాల్గొన్నారు.

వంచనగిరి మాజీ ఉప సర్పంచ్ మృతి



రాజేశ్వర్‌రావు (ఫైల్)

గీసుగొండ, ఆగస్టు 15 : మండలంలోని వంచనగిరి మాజీ ఉప సర్పంచ్ పీసాల రాజేశ్వర్‌రావు (75) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు వంచనగిరి సర్పంచ్‌గా ఉన్న సమయంలో రాజేశ్వర్‌రావు ఉప సర్పంచ్‌గా గ్రామానికి సేవలు అందించారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా గుర్తింపు పొందిన రాజేశ్వర్‌రావు హఠాన్మరణంతో గ్రామ ప్రజలు కన్నీరుమున్నీరు అయ్యారు. రాజేశ్వర్‌రావుకు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కాగా, మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు రడం భరత్, ముత్తినేని వేణుగోపాల్, కొండా వెంకన్న, మాజీ సర్పంచ్ అమిరెశెట్టి అనసూర్య, నాయకులు సారంగం, బోనాల ఆశోక్, మధు, కరుణాకర్, శ్రీనివాస్‌లు పరామర్శించి కొండా మురళీధర్‌రావు పంపించిన రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

ట్రాక్టర్, కారు ఢీ : ఒకరికి గాయాలు

వర్ధన్నపేట రూరల్, ఆగస్టు 15 : మండలంలోని ఇల్లందలో కారు ట్రాక్టర్ ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... ఇల్లందలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై వెళ్తున్న కారును ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఒకరికి గాయాలయ్యా యి. దీంతో స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



వర్ధన్నపేటలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు, నర్సంపేటలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు



నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రమోహన్



దమ్మన్నపేటలో ఎంపీవో ధనలక్ష్మి



నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయంలో...



ఖానాపురం పోలీస్ స్టేషన్‌లో...



రాయపర్తి పోలీస్ స్టేషన్‌లో...



పర్వతగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో...



సంగెం తహసీల్దార్ కార్యాలయంలో...



ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో...

నర్సంపేట, ఆగస్టు 15 : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని గురువారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ కృష్ణవేణి, మునిసిపల్ కార్యాలయంలో అధికారులు, కౌన్సిలర్లతో కలిసి చైర్ పర్సన్ గుంటి రజని జాతీయ జెండాను ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ కార్యాల యంలో సభ్యులతో కలిసి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయంలో డీఎస్‌డబ్ల్యూవో భాగ్యలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏసీపీ కిరణ్‌కుమార్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవి ష్కరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రైవేటు పాఠశాలలో హెచ్‌ఎంలు, కరస్పాండెంట్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, మండల శ్రీనివాస్, గందె చంద్రమౌళి, బండి రమేష్, కౌన్సిలర్ ఎండీ మహబూబ్‌పాషా, ఇతర కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలిసి పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ జాతీయ జెండాను ఎగుర వేశారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్, మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ చింతల సాంబరెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా నాయకుడు గోగుల రాణాప్రతాప్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు కంభం పాటి పుల్లారావు, కౌన్సిలర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు శీలం రాంబాబు, వడ్డెపల్లి నర్సింహరాములు, రేసు శ్రీనివాస్ ఇతర పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● దుగ్గొండి: మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, హై స్కూల్‌లో హెచ్‌ఎం రామస్వామి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ఎర్రెల బాబు, గిర్నిబావిలోని జ్యోతిరావు పూలే విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఓదేల మల్లయ్య, లక్కమారిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం గోపాలదాసు శ్రీవిద్య, నాచినపల్లి సొసైటీలో చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు జాతీయ జెండాలు ఎగురవేశారు. పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు, వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆదర్శవాణి పాఠశాల విద్యార్థు లు స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన వారి వేషాలు ధరించి ర్యాలీ చేశారు. చైర్మన్ రవియాదవ్ పాల్గొన్నారు.

● చెన్నారావుపేట : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ అధికారి డాక్టర్ బాలాజీ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గూడ అరుణ్‌కుమార్, కస్తూర్బా గురుకులంలో ఎస్‌వో జ్యోతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సరోజ ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, సిద్దార్థలో విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, తాపీ మేస్త్రీ సంఘంలో అధ్యక్షుడు బండి ఉపేందర్, గౌడ సంఘంలో అధ్యక్షుడు జోరు వీరయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, రైతు వేదిక వద్ద ఏఈవో స్మిత, బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, ఐకేపీ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు కద్దురి హైమ, అలాగే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరణ చేశారు. సిద్దార్థ గురుకుల పాఠశాలలోని విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కోనాపురం గ్రామ జిల్లాపరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు కల్లెపు రమేష్ దంపతులు పదో తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్ వన్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

● నెక్కొండ: నెక్కొండ సొసైటి కార్యాలయం ఎదుట చైర్మన్ మారం రాము, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి , తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ రాజ్‌కుమార్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యా లయం ఎదుట కార్యదర్శి సదానందం, ఎమ్మార్సీ ఎదు ట ఎంఈవో రత్నమాల, సూరుపల్లి పీఏసీఎస్ కార్యాలయం ఎదుటు చైర్మన్ ఘంటా దామోదర్‌రెడ్డి, ఏవో కార్యాలయం ఎదుట ఎవో నాగరాజు, పోలీస్‌స్టేషన్ ఎదుట సీఐ చంద్రమోహన్, నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ ఎదుట హెడ్మాస్టర్ రంగరావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయం ఎదుట అధ్యక్షుడు గటిక మల్లయ్య, ఫొటో స్టూడియో అసోసియేషన్ కార్యాలయం ఎదుట అధ్యక్షు డు వేణు, పభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆటో యూనియన్లు, అంబేడ్కర్ యువజన సంఘాల కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఎగరవేసి వేడుకలను జరిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను జరిపారు.

● నల్లబెల్లి : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బోనగాని రాజేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ప్రశాంత్‌బాబు జాతీయజెండాను ఎగుర వేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి జాతీయ జెండాను ఎగుర వేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

● ఖానాపురం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఓడీసీఎంఎస్‌చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖ మూరి హరిబాబు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రఘుపతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భారతి, పీహెచ్‌సీలో వైద్యాధికారి మల్యాల అరుణ్‌కుమార్, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం సుధాకర్, పశు వైద్య శాలలో డాక్టర్ శ్రీలక్ష్మి జాతీయజెండాలను ఆవిష్కరించిజెండా వందనం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, ముస్తఫా,వీరమనేని సాగర్‌రావు, ఆర్‌ఐ సత్యనారాయణ, వల్లెపు శ్రీను, బొప్పిడి పూర్ణ చందర్ రావు, దేవినేని వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు. ధర్మరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థిని గడ్డం అంజలికి ఇదే గ్రామానికి చెందిన మాద్రాజు వెంకన్న గురు వారం రూ.5వేల నగదు పారితోషికాన్ని అందజేశారు.

● వర్ధన్నపేట : పట్టణ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌సాగర్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి సురేష్, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, పోలీసు స్టేషన్‌లో ఎస్సై ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ మండల కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● వర్ధన్నపేట రూరల్: మండలంలోని దమ్మన్నపేటలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో ధనలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించగా, చెన్నారంలో ఎంపీడీవో వెంకటరమణ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకున్నారు. ఉప్పరపెల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హెచ్‌ఎం వేణు, పీఈటీ వీరస్వామిల ఆధ్వర్యంలో పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు ఆడెపు కిషోర్ కుమార్ తన తల్లి మణెమ్మ స్మారకార్థం పాఠశాలకు రూ.10 వేల విలువ గల ఆంప్లీఫైర్ బహుకరించారు. పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు.

● రాయపర్తి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో ఇన్‌చార్జి ఎస్ఐ మేరుగు రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కిషన్ నాయక్, పీఏసీఎస్‌లో చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో నోముల రంగయ్య, పీహెచ్‌సీలో డాక్టర్ వనిజ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు మహ్మద్ నయీం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, బీజేపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి, రాయపర్తి లహరి పబ్లిక్ స్కూల్‌లో కరస్పాండెంట్ రవిచందర్‌లు జాతీయజెండాను ఆవిష్కరించారు.

●పర్వతగిరి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటస్వామి, పోలీస్ స్టేషన్‌లో సీఐ రాజగోపాల్, పర్వతగిరి సొసైటీలో చైర్మన్ మనోజ్‌గౌడ్, చౌటపెల్లి సొసైటీలో చైర్మన్ గొర్రె దేవేందర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మం డల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, నాయకులు సోమేశ్వర్‌రావు, సునీల్‌రావు, మహేంద్ర, రాంచందర్, రాజు పాల్గొన్నారు.

● గీసుగొండ: ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి సురేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రియాజుద్దిన్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ బాబులాల్, గ్రామాల్లో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్‌లు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో హరిప్రసాద్ బాబు,పీఏసీఎస్‌లలో చైర్మన్‌లు దొంగల రమేష్, రడం శ్రీధర్, రవిందర్, మోహన్‌రెడ్డి, వంచనగిరి మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, కస్తూర్బా బాలికా విద్యాలయంలో ఎస్‌వో హిమబిందు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అశోక్‌రావు, ధర్మారం హై స్కూల్లో హెచ్‌ఎం సాంబయ్య, ధర్మారం ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కొక్కొండ శ్రీకాంత్, బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ఘంటా రవికుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● సంగెం: మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి వేదవతి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎల్ నరేష్, ఐకేపీ కార్యాలయంలో ఎపీఎం కిషన్, వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారి యాకయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీకృష్ణ, పశువైద్యశాలలో డాక్టర్ రాజు, సంగెం సొసైటీ కార్యాలయంలో చెర్మన్ వేల్పుల కుమారస్వామియాదవ్, కాపులకనపర్తి సొసైటీలో చెర్మన్ దొమ్మటి సంపత్‌గౌడ్, చింతలపల్లి సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వెంకటేశ్వర్లు, సంగెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్, కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రత్యేకాధికారిని నీలిమా, గవిచర్ల మోడల్ స్కూలులో ప్రిన్సిపాల్ రహేమాన్ ముజఫర్, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. పలుకార్యాలయాల్లో అధికారులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఆయా గ్రామాల్లో గ్రామ ప్రత్యేధికారులు త్రివర్ణ పతాకాలను ఎగురవేయగా రాజకీయ పార్టీల నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు. ప్రజలు ఉత్సహంగా పాల్గొన్నారు. పర్వతగిరి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రాజగోపాల్ జాతీయ జెండాను అవిష్కరించారు.

ఆటో బోల్తాపడి డ్రైవర్ మృతి



హరిబాబు (ఫైల్)

నర్సంపేట టౌన్, ఆగస్టు 15 : ప్రమాదవశాత్తు ఆటో అదుపు తప్పి బోల్తాపడడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన జాతీయ రహదారిపై గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సంపేట మండలం ఆకులతండాకు చెందిన శ్రీరామ్ హరిబాబు (56) అనే వ్యక్తి నల్లబెల్లి నుంచి నర్సంపేటకు వెళ్తుండగా ఆటో అదుపు తప్పి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి శివారులో బోల్తాపడింది. దీంతో తీవ్ర గాయాలైన హరిబాబును స్థానికులు 108లో చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

తండాల్లో విద్యుత్ మీటర్లు బిగించుకోవాలి

పర్వతగిరి, ఆగస్టు 15 : గిరిజన తండాలు, ఎస్సీ కాలనీల్లో ప్రతీ ఇంటికీ విద్యుత్ మీటర్లు బిగించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. గురువారం మండలంలోని దేవీలాల్‌తండాలో పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ విద్యుత్ మీటరుకు దరఖాస్తు చేసుకోవడంతో ఆయనకు విద్యుత్ మీటర్‌ను అందించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు విద్యుత్ మీటరు ద్వారా విద్యుత్‌ను వినియోగించుకోవాలని, తద్వారా ఏదైనా ప్రమాదాలు జరిగినా కుటుంబానికి ఇన్సూరెన్సు సదుపాయం ఉంటుందన్నారు. విద్యుత్‌మీటర్ల ఏర్పాటు ద్వారా ఆయా ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడీఈ చంద్రమౌళి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనీల్‌రావు, నాయకులు సునీల్‌రావు, శేఖర్‌రావు, చల్లా వెంకన్న, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు విద్యాజ్యోతి పత్రాల అందజేత

నర్సంపేట టౌన్, ఆగస్టు 15: నర్సంపేట పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు బీఆర్ అంబేద్కర్ కెనరా విద్యాజ్యోతి స్కాలర్ షిప్ పథకానికి ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన పులి ఈక్షనిక, హలావత్ నివేదిక, జయ శృతి, పసునూరి అక్షిత, బానో తు హారిక, రాంపాక స్పందనలు విద్యాజ్యోతి పథకానికి ఎంపిక కావడంతో కెనరా బ్యాంక్ నర్సంపేట శాఖ మేనేజర్ శ్రీధర్ గురువారం విద్యార్థినులకు మంజూరు పత్రాలను అందజేశారు. విద్యాజ్యోతి పథకం కింద 5 నుంచి 7 తరగతుల విద్యార్థినులకు రూ.3వేలు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.5వేలు అందించనున్నట్లు శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కాంతారావు, వైస్ ప్రిన్సిపాల్ అరుణకుమారి, ఉపాధ్యాయులు రాజేష్, వాణి, శౌరీ అనంతీన, మల్లయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పంటల కనీస మద్దతు ధరల చట్టం చేయాలి

నర్సంపేట, ఆగస్టు 15 : పంటల మద్దతు ధర చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ డిమాండ్‌చేశారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన నల్ల చట్టాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17, 18 తేదీల్లో పంజాబ్ రాష్ట్రం చండీఘడ్‌లోని కిసాన్‌భవన్‌లో జాతీయ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ ఇస్మాయిల్, కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్, కెశెట్టి సదానందం, గోనె రాంచందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పర్వతగిరి, ఆగస్టు 15 : మండలంలోని ఇస్లావత్‌తండాలో గురువారం నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గిరిజన ఆడుపడుచులు ఏర్పాటుచేసిన గోధుమబుట్టలతో సందడి చేశారు. గిరిజనులు నిర్వహించిన ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ బంజారా సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ వేడుకలు అని అన్నారు. గిరిజన యువతులతో స్టెప్పులు వేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ సావిత్రి, లాక్య, రవీందర్, అనీల్, సుశీల, సునిత, వెంకన్న, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా విఘ్నేశ్‌గౌడ్



నర్సంపేట, ఆగస్టు 14: భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జిల్లా ఉపాధ్యక్షుడిగా నర్సంపేట పట్టణానికి చెందిన కొంకీస విఘ్నేశ్‌గౌడ్ నియామకమయ్యారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ బుధవారం ఉత్తర్వులను జారీ చేసినట్లు విఘ్నేశ్ గురువారం తెలిపారు. తనను బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన గంట రవికుమార్, జిల్లా బీజేపీ నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎర్రగొల్ల భరత్‌వీర్‌లకు విఘ్నేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

పాకాలలో పర్యాటకుల సందడి

ఖానాపురం, ఆగస్టు 15: మండలంలోని పాకాల సరస్సు వద్ద గురువారం పర్యాటకుల సందడి నెలకొంది. కొన్ని రోజులుగా పాకాల సరస్సు మత్తడి పోస్తుండడంతో సరస్సు అందాలను వీక్షించడానికి పర్యాటకులు వస్తున్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యాటకులు పాకాలను సందర్శించి తూములను, మత్తడిని వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజా పాలనకే ప్రాధాన్యం

(5వ పేజీ తరువాయి)

చొప్పున మొత్తం 4.50లక్షల ఇండ్లను నిర్మించబోతున్నామని తెలిపారు.

అసెంబ్లీలోనే జాబ్ క్యాలెండర్

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పి స్తామన్న హామీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే 31 వేల మందికి ఉద్యోగ నియమాక పత్రాలను అందజేశామన్నారు. 11062 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. ఉద్యోగ నియామక వయోపరిమితిని 44 నుంచి 46 ఏళ్లకు పెంచిందన్నారు. అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు.

ప్రాజెక్టుల రీ డిజైన్ల పేరుతో ఆర్థిక దోపిడీ

పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన గత సర్కార్ మహా అద్భుతాలు చేశా మని గొప్పలు చెప్పుకున్నారని, వారు నిర్మించిన కాళేశ్వరం ఏమైందో వరంగల్ వాసులకు బాగా తెలుసన్నారు. ఆనాటి ప్రభుత్వం తమ జేబులు నింపుకోవడానికి ప్రాజెక్టుల రీ- డిజైన్ పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. వరంగల్ జిల్లాకు సంబంధించి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కాకతీయ కాలువ ద్వారా ఖరీఫ్, రబీ సీజన్‌లో స్టేజీ -1, స్టేజీ -2 ల ద్వారా 72 వేల ఎకరాలకు సీరందించామని చెప్పారు. పాకాల చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 18వేల ఎకరాలకు సాగు నీరందించామని, 815 చెరువుల కిం 65 వేల 695ఎకరాలకు, రబీ సీజన్‌లో 45 వేల ఎకరాలకు సాగునీరందించామన్నారు. జిల్లాలో 14 కోట్ల 85 లక్షల రూపాయల వ్యయంతో చెక్ డ్యాములు నిర్మించినట్లు తెలిపారు.

ధరణి పేరుతో భూ విధ్వంసం

గత ప్రభుత్వం ధరణి పేరుతో భూ విధ్వంసానికి పాల్పడిందని, ఎవరితో చర్చించకుండా రాత్రికి రాత్రే నాలుగు గోడల మధ్య రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తుల వల్ల తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల అనేక మంది రైతులు నష్టపోయాలని ఆరోపించారు. త్వరలోనే దేశానికే ఆదర్శంగా ఉండేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. అనంతరం మంత్రి స్టాళ్లను పరిశీలించి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.